తెలుగు డిజిటల్ దినపత్రిక

# సిరి

...People Voice | www.siridaily.com

మంగళవారం, నవంబర్ 25, 2025 | సంపుటి-1 సంచిక-342 పేజీలు-9

The Largest Readers Local Digital Daily




## ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి

- కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- గ్రామాల్లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

5







## అక్రమ ఇసుక రవాణాకు..

# అధికారుల అండాదండా!

- యథేచ్ఛగా కొనసాగుతున్న రవాణా
- సొంత సిబ్బంది చెప్పినా పెడచెవిన పెడుతున్న వైనం
- మామూళ్ళ మత్తులో మైనింగ్ శాఖ
- మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆదేశాలు బేఖాతరు ?

### ఇసుక రవాణా ఆపేశామంటూ చేతులు దులుపుకున్న అధికారులు

కంచె చేను మేసిన విధంగా అధికారులే అక్రమార్కులకు అండదండలు అందించడం శోచనీయం. ప్రభుత్వ ఆస్తులను, వన రులను కాపాడడానికి అధికారులు శాయశక్తులా కృషి చేయాల్సి ఉండగా అక్రమార్కులకు వంత పాడు తూ పరోక్షంగా సహకారం అందిస్తున్నారు. మెదక్ జిల్లా కేంద్రానికి కూతవేటు దూరంలో ఉన్న హల్దివాగు నుంచి భారీ ఎత్తున ఇసుక అక్రమ రవాణా జరుగడంలో అధికారులు ముఖ్య పాత్ర పోషిస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. సిరి దినపత్రికలో అక్రమ ఇసుక రవాణాపై వరుస కథనాలు రావడంతో అటు ప్రతిప క్షాలతో పాటు రాష్ట్రస్థాయి ఉన్నతాధికారులను సైతం స్పందించేలా చేసింది. దీంతో బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు పద్మాదేవేందర్‌రెడ్డి, నియోజకవర్గ నేతలతో కలిసి జిల్లా కలెక్టర్, ఎస్పీకి ఫిర్యాదు చేయడం జరిగింది. అంతేగాకుండా రాష్ట్ర మైనింగ్ శాఖ చైర్మన్, కమిషనర్, లోకాయుక్త, రాష్ట్ర పోలీస్ డీజీపీకి సైతం ఫిర్యాదులు చేశారు. అలాగే రాష్ట్ర మైనింగ్ కార్పోరే షన్ చైర్మన్ తీవ్రస్థాయిలో స్పందించి జిల్లా ఉన్నతాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసి పలు ఆదేశాలు జారీ చేసినట్లు తెలిసింది. దీంతో ఆగమేఘాల మీద మెదక్ తహసీల్దార్, పోలీసులు, మైనింగ్ శాఖ అధికారులు ఇసుక తోడుతున్న ప్రాంతానికి వెళ్ళి తనిఖీ చేసి అడ్డుకున్నామని, టిప్పర్లను పంపించి వేశామని, కేసులు కూడా నమోదు చేస్తున్నట్లు తహసీల్దార్ లక్ష్మణ్ ★సిరి★ తో వెల్లడించారు. అయితే ఇక్కడే అసలు ట్విస్టు నెలకొంది. అధికారులు చర్యలు తీసుకున్నామని, ఇసుక రవాణా బంద్ అయినట్లు వెల్లడించినా పగలు, రాత్రి వేళల్లో మళ్ళీ రవాణా కొనసాగుతున్నా పట్టించుకోలేదు. తీరా అధికారుల నుండి ఒత్తిడి రావడంతో సోమవారం సాయంత్రం హల్ది వాగు వద్దకు వెళ్ళి పరిశీలించారు. కానీ ఏ ఒక్క టిప్పర్‌ను గానీ, ఇటాచీలను గానీ సీజ్ చేసిన పాపానపోలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. అక్రమార్కులకు అండగా ప్రజాప్రతినిధుల నుండి ఒత్తిడి తీవ్రంగా వస్తున్నట్లు అధికారులు చెప్పకనే చెబుతున్నారు.

(నిఘా విభాగం-సిరిన్యూస్)

2




## గీతంలో ఉత్సాహంగా ఎన్సీసీ దినోత్సవం

- కవాతుతో ఆకట్టుకున్న క్యాడెట్లు
- అదనంగా మరో 80 మంది క్యాడెట్ల మంజూరు

6

## పోచారంలో దొంగల హల్‌చల్

45 తులాల బంగారం చోరీ

8

## వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

- జిల్లాలోని మహిళలకు రూ. 8.80 కోట్ల వడ్డీ డబ్బులు విడుదల
- మహిళా సాధికారితే ప్రభుత్వ ధ్యేయం
- మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యం
- కార్మికులు బీమా సదుపాయన్ని సద్వినియోగం చేసుకోవాలి
- ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం
- మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

3



మహిళల స్వయం సమృద్ధి,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. జిల్లాలోని మహిళా సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కోట్ల రుణాలు బ్యాంకు లీకేజి ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, 13 కోట్ల రూపాయలు 1,26,000 వేల కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో తొమ్మిది వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణంతో పాటు అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందించి కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. - మెదక్, సిరి న్యూస్





## అక్రమ ఇసుక రవాణాకు..

# అధికారుల అండాదండా!
















- యథేచ్ఛగా కొనసాగుతున్న రవాణా
- సొంత సిబ్బంది చెప్పినా పెడచెవిన పెడుతున్న వైనం
- మామూళ్ళ మత్తులో మైనింగ్ శాఖ
- మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్ ఆదేశాలు బేఖాతరు ?

**ఇసుక రవాణా ఆపేశామంటూ చేతులు దులుపుకున్న అధికారులు**












(నిఘా విభాగం-సిరిన్యూస్) మెదక్ నియోజకవర్గం లోని హల్దివాగు నుండి అనుమతుల పేర గతనెల రోజుల నుండి భారీ స్థాయి లో ఇసుక అక్రమ రవాణా కొనసాగుతున్నా జిల్లా అధికారులు పట్టించుకున్న పాపానపోలేదు. ఈ విషయం లో సిరి పత్రిక పతాక శీర్షికన వరుస కథనాలు ప్రచురించడంతో అధికారులపై వ్యతిరేకత రావడం, పైస్థా యి అధికారులు తీవ్రస్థాయిలో ఆదేశాలు జారీ చేయ డంతో రెవెన్యూ, పోలీసు, మైనింగ్ అధికారులు తూ తూ మంత్రంగా తనిఖీలు చేసి ఇసుక రవాణాను అడ్డుకున్నామని గొప్పలు చెప్పుకున్నారు. కానీ క్షేత్ర స్థాయిలో అక్రమ రవాణా మాత్రం ఆడడం లేదని స్థానికులు విమర్శిస్తున్నారు.

### అధికారుల పాత్రపై అనుమానాలు ?

హల్దివాగు నుండి ఇసుకను తరలించవద్దని కచ్చితమైన ఆదేశాలున్నప్పటికీ కొందరు అక్రమార్కులు వందలాది టిప్పర్లలో అభివృద్ధి పనుల పేర ఇతర ప్రాంతా లకు తరలిస్తూ కోట్ల రూపాయలను దండుకుంటున్నారు. ఈ విషయంలో అధికారులు నిమ్మకునీరెత్తిన ట్లు వ్యవహరించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. సాక్షాత్తు జిల్లా కలెక్టర్కు మాజీ ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి ఫిర్యాదు చేసినప్పటికీ ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం. కిందిస్థాయి నుండి జిల్లా ఉన్నతాధికారుల వరకు అక్రమార్కులకు వత్తాసు పలుకుతున్నారనే ఆరోపణ లు వినిపిస్తున్నాయి. ఈ విషయం లో సోమవారం సిరి దినపత్రిక మెదక్ తహసీల్దార్‌ను వివరణ కోరగా రెండు రోజుల క్రితమే ఇసుక రవాణా ఆగిపోయింద ని, కేసులు నమోదు చేస్తున్నామని చెప్పారు. అయితే టిప్పర్ల ద్వారా రవాణా జరుగుతుందని తహసీల్దా ర్‌కు వివరించగా ఆయన వీఆర్ఐతో ఫోన్లో మాట్లాడగా రాత్రి టిప్పర్లు నడిచాయని, పగలు కూడా కొన్ని నడిచాయని సమాధానమిచ్చారు. దీంతో స్పందించిన తహసీల్దార్ పోలీసులను పంపిస్తామని చెప్పారు. అనంతరం తహసీల్దార్ ఇసుక పాయింట్ వద్దకు వెళ్ళి పరిశీలించారు. ఇక్కడ ఎక్కడ కూడా టిప్పర్లు నడవడం లేదని, తప్పుడు సమాచారం ఇవ్వొద్దంటూ సమాధానమిచ్చారు. రెవెన్యూ సిబ్బందే ఇసుక రవాణా సాగుతుందని ఫోన్‌లో చెప్పిన విషయాన్ని ప్రస్తావించగా సమాధానం చెప్పకుండా దాటవేశారు. కాగా అధికారులకు అక్రమార్కులకు మధ్య సయోధ్య కుదిరినట్లుగా విమర్శలు వెల్లువెత్తుతున్నా యి. అక్రమ ఇసుక రవాణాను అరికట్టడంలో రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది.

### నిద్రావస్థలో మైనింగ్ శాఖ...

హల్ది వాగు నుండి ఇసుక రవాణా చేయకుండా రెవెన్యూ, పోలీసులకు ఎంత బాధ్యత ఉంటుందో అంత కంటే ఎక్కువ మైనింగ్ శాఖకు ఉంటుంది. భారీ ఎత్తున ఇసుక రవాణా జరుగుతున్నా మైనింగ్ శాఖ అధికారులు నిద్రావస్థలో మగ్గుతున్నారు. కనీసం ఇసుక తోడుతున్న ఇటాచీలను, టిప్పర్లను పట్టుకున్న పాపనపోలేదు. అధికారుల కండ్లముందే భారీ స్థాయి లో అక్రమ రవాణా జరుగుతున్నా మైనింగ్ అధికారులు చర్యలు తీసుకోలేదు. అక్రమార్కులకు పూర్తిస్థాయిలో మద్దతునిస్తున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నా యి. ఓవైపు మైనింగ్ కార్పోరేషన్ చైర్మన్ సైతం అధికారులకు ఆదేశాలు జారీ చేసినా అధికారులు చర్యల కు పాల్పడకపోవడం వెనుక ఆంతర్యమేమిటో అధికారులకే తెలియాలి.





# వడ్డీలేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి

- జిల్లాలోని మహిళలకు రూ. 8.80 కోట్ల వడ్డీ డబ్బులు విడుదల
- మహిళా సాధికారితే ప్రభుత్వ ధ్యేయం
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 24 (సిరిన్యూస్) :**వడ్డీ లేని రుణాలతో మహిళలకు స్వయం ఉపాధి లభిస్తుందని, మహిళా సాదికారిత ప్రభుత్వ ప్రధాన ద్వేయం అని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పేర్కొన్నారు. స్థానిక కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో సోమవారం జిల్లా అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న 1,37,438 మంది స్వయం సహాయక బృందాల లో ఆర్హులైన మహిళలకు వడ్డీ లేని రుణాలకింద 8 కోట్ల 80 లక్షల వడ్డీని బ్యాంకు లింకేజీ పై మహిళల అకౌంట్లో పండుగ వాతావరణం ల రేపు అకౌంట్లో జమ చేయడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. మహిళలు ఆర్థికంగా బలోపేతం కావడం ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, ఈ వడ్డీలేని రుణాలు మహిళల జీవన ప్రమాణాలు మెరుగుపడేం దుకు ఎంతగానో ఉపయోగపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు. స్వయం ఉపాధి, చిన్న పరిశ్రమలు, వ్యాపార రంగాల్లో మహిళలు ముందుకు రావాలని



ఆయన సూచించారు. 2023-24 సంవత్సరానికి 8.68 కోట్ల, 2024-25 సంవత్సరానికి 13.01 కోట్ల రూపాయ తో కలుపుకొని రేపు ప్రభుత్వం విడుదల చేస్తున్న 8.80 కోట్ల వడ్డితో మొత్తం 30 కోట్ల 40 లక్షల వడ్డీ డబ్బులు వడ్డీలేని రుణాల పథకం కింద మన జిల్లాలో మహిళలకు ఇప్పటివరకు అందాయన్నారు.

# కార్మికులు బీమా సదుపాయన్ని సద్వినియోగం చేసుకోవాలి



## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 24 (సిరిన్యూస్):** భవన నిర్మాణ ఇతర కార్మికులు కార్మిక బీమా సదుపాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో కార్మిక శాఖ కార్యాలయంలో కార్మిక భీమా పెంపు పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కార్మికుల బీమా పెంపు సదస్సులు ఈనెల 24 నుంచి వచ్చేనెల 8వ తారీకు వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కార్మికులకు సహజ మరణం సంభవిస్తే ఒక లక్ష నుండి రెండు లక్షల వరకు పెంచినట్లు తెలిపారు. ప్రమాదవశాత్తు మరణిస్తే 6 లక్షల నుండి పది లక్షల వరకు పెంచారని, ప్రమాదవశత్తు పూర్తి శాశ్వత అంగవైకల్యంనకు 5 లక్షలు, పాక్షిక అంగవైకల్యం 4 లక్షలు, కార్మికుల పిల్లల వివాహ కానుకగా మొదటి ఇద్దరి కూతుళ్లకు 30,000, కార్మికుల మొదటి ఇద్దరి కూతుళ్లకు ప్రసూతి కానుకగా 30,000, రిజిస్ట్రేషన్ కాని కార్మికు లకు ప్రమాదవశాత్తు మరణిస్తే 50,000 తో పాటు ఇతర బీమా సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. కార్మికులు ఈ బీమా పెంపు పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా ఇన్చార్జ్ సహాయ కార్మిక అధికారి సత్యేంద్ర ప్రసాద్, అధికారుల సిబ్బంది పాల్గొన్నారు

# ఎన్నికల నిర్వహణలో అధికారుల పాత్ర కీలకం

## జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

**మెదక్ నవంబర్ 24 (సిరిన్యూస్) :**ఎన్నికల నిర్వహణలో నోడల్ అధికారులు,రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారుల పాత్ర కీలకమైనదని, అధికారులు సమన్వయం గా పని చేయాలని మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో సర్పంచ్ ఎన్నికల కి సంబందించి, రిటర్నింగ్ అధికారులు,అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకి ఎన్నికల విధులు, బాధ్యత లు, నియమ నిబంధన ల పైన శిక్షణ కార్యక్రమం ను జిల్లా కలెక్టర్ అదన కలెక్టర్ రెవిన్యూ నగేష్, జిల్లా విద్యాశాఖ అధికారి , జిల్లా సైన్స్ అధికారి రాజిరెడ్డి తో కలిసి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఎన్నికలకు సంబంధించిన నియమ నిబంధనలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల విధులను అధికారులు పకడ్బం దీగా నిర్వహించాలని తెలిపారు.అధికారులు తమకు ఇచ్చిన హ్యాండ్‌బుక్‌ను క్షుణ్ణంగా చదివి ప్రతీ అంశంపై అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల నిర్వహణలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పారద ర్శకంగా విధులు నిర్వహించాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణకు సంబంధించి ప్రతి బాధ్యత,రిటర్నింగ్ అధికారిదేనని, బాధ్యతగా విధులు నిర్వహిస్తూ పోలింగ్ కేంద్రాల గుర్తింపు, పోలింగ్ సిబ్బంది నియామకం, వారికి పోలింగ్ కు సంబంధించిన సామాగ్రి సమకూర్చడం మొదలగు ప్రతి అంశాలను క్షుణ్ణం గా పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు. అధికారులు బ్యాలెట్ బాక్స్ ల గురించి, నామినేషన్ ప్రక్రియ గురించి, పోలింగ్ నిర్వహణ పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# మహిళల ఆర్థిక అభివృద్ధి లక్ష్యం

**అల్లాదుర్గం. సిరి న్యూస్ (నవంబర్24) :** మహిళల స్వయం సమృద్ధి,ఆర్థిక అభివృద్ధికి ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని, జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు. మండల కేంద్రమైన అల్లాదుర్గంలోని ఐబి చౌరస్తాలో అందోల్ నియోజకవర్గం లోని రేగోడు, టేక్మాల్ తో పాటు అల్లాదుర్గం మండలాలకు సంబంధించి ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని మహిళా సహాయక సంఘాల ద్వారా మహిళల ఆర్థిక అభివృద్ధి కోసం 500 కోట్ల రుణాలు బ్యాంకు లీకేజి ద్వారా రుణాలు అందించడం జరిగిందన్నారు. ఉచిత విద్యుత్, గ్యాస్ సబ్సిడీ, 13 కోట్ల రూపాయలు 1,26,000 వేల కుటుంబాలకు అందించామన్నారు. జిల్లాలో తొమ్మిది వేల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి, మహాలక్ష్మి ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, తో పాటు అనేక సంక్షేమ పథకాలు మహిళలకు అందించి కోటీశ్వరులు చేయడమే ప్రభుత్వ ఉద్దేశం అన్నారు. ఇందిరా మహిళ శక్తి ద్వారా చీరల పంపిణీ కార్యక్రమం పండుగల ఊరూర నిర్వహిస్తున్నామన్నారు. మహిళలు గౌరవం, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని గుర్తు చేశారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటేశ్వరులుగా తీర్చిదిద్దేల మహోన్నత లక్ష్యంతో ప్రభుత్వం పని చేస్తుందని, 18 సంవత్సరాలు నిండిన మహిళలకు గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగిందని, పట్టణ ప్రాంతాల్లో మార్చి ఒకటి నుండి చీరలు





పంపిణీ కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలిపారు. ప్రభుత్వం చేస్తున్న ఈ కార్యక్రమాలు లక్షలాది కుటుంబాలకు లబ్ది చేకూరుతుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఆర్డీవో రమాదేవి, వట్పల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల లక్ష్మి శేషారెడ్డి, తాసిల్దార్ మల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాశ్ రెడ్డి, అల్లాదుర్గం, రేగుడ్, టేక్మాల్ మండల ల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శేషారెడ్డి, దిగంబర్ రావు, నిమ్మ రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించాలి

జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేలా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆదేశించారు. సోమవారం ఎంపీడీవో కార్యాలయంలో ఈ సందర్భంగా అల్లాదుర్గం మండల స్థానిక సంస్థల ఎన్నికల నామినేషన్ కార్యాలయాన్ని సందర్శించి పరిశీలించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నిబంధనల మేరకు ఎన్నికలు శాంతియుత వాతావరణం లో జరిపేందుకు అందరు కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ ఎల్లయ్య, ఎంపీడీవో వేద ప్రకాష్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# బాధితులకు పరిహారం చెల్లింపులో నిర్లక్ష్యాన్ని విడనాడండి

- రూ. 7 కోట్ల పెండింగ్ నష్టపరిహారాన్ని చెల్లించాలి
- డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్

**మెదక్ ప్రతినిధి:నవంబర్ 24(సిరి న్యూస్) :** ఎస్సీ ఎస్టీ అత్యాచారాల బాధితులకు చట్ట ప్రకారం జిల్లాలో బాధితులకు చెల్లించాల్సిన రూ 7 కొట్ల పెండింగ్ నష్టపరిహారం చెల్లింపులు లో ,పురావాసం కల్పించడంలో ప్రభుత్వం నిర్లక్ష్యన్ని విడనాడాలని దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ అన్నారు. డిబిఎఫ్ అధ్వర్యంలో 76 వ భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని మెదక్ టిఎన్జిఓ భవన్ లో సోమవారం నాడు ఎస్సీ ఎస్టీ అట్రాసిటి చట్టం అమలు పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పి.శంకర్ మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అత్యాచారాల నిరోధక చట్టం కింద కేసు నమోదు చేయడంలో పోలీసు లు నిర్లక్ష్యం చెస్తు కేసులను నీరు గారుస్తుతున్నారన్నారు. ఎఫ్ ఐ అర్ నమోదు అయిన ఏడు రోజులలో తక్షణ సహాయం ,నష్ట పరిహారం అందించాలని చట్టం ఆదేశిసున్న ప్రభుత్వం పట్టించుకోకుండా వివక్షతను పాటిస్తుందన్నారు. ఎస్సీఎస్టీ ల పై దాడులను ఆతికట్టి కుల వివక్షను రూపు మాపాలన్నారు. రాజ్యాంగ పరిరక్షణకు ప్రతిఒక్కరు నడుం బిగించాలన్నారు. ఈ సందర్భంగా రాజ్యాంగ పిఠిక పై ప్రతిజ్ఞ చేశారు.పొలంపల్లి,జంగరాయి, గవ్వలపల్లి,బ్రహ్మణపల్లి,బచ్చురాజ్ పల్లి.బి.కొండాపూర్, ఎస్.కొండాపూర్ బాధితులు మాట్లాడుతూ మాకు నష్టపరిహారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమం లో వివిధ సంఘాల నాయకులు దుబాషి సంజివ్,కళ్యూరి సంజీవ్, సామల అశోక్,బిక్షపతి,కొండి స్వామి,సంజివ్ ఇసాక్, తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని ఆదుకోండి

- మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు స్వామి



**చేగుంట నవంబర్ 24,సిరి న్యూస్) :** మెదక్ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో చేగుంట మండలం పొలంపల్లి గ్రామపంచాయతీ సెక్రెటరీ వేధింపులకు ఆత్మహత్య చేసుకున్న కొండి లక్ష్మి బాధిత కుటుంబానికి, హామీ ఇచ్చిన ఆర్డిఓ, తాసిల్దార్ , ఎంపీడీవో, డి ఎల్ పి ఓ , ఒక ఎకరా ప్రభుత్వ భూమిని ఇవ్వాలని, ఎస్సీ ఎస్టీ అట్టర్స్ కేస్ కాంపోజిషన్ విషయంలో కలెక్టర్ ను కలిసిన మల మహానాడు రాష్ట కార్యవర్గ సభ్యులు, దీనికి సానుకూలంగా స్పందించిన కలెక్టర్,ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కొండి స్వామి, మాల మానాడు రాష్ట్ర కార్యదర్శి శ్యామల అశోక్, డిపిఎఫ్ నాయకులు సంజీవ్, మాల మానాడు శంకరంపేట్ మండల అధ్యక్షుడు సంజు, దళిత సంఘాల నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# చేగుంట పీఏసీఎస్ చైర్మన్‌గా బోనగిరి బాగులు



**చేగుంట నవంబర్ 24 (సిరి న్యూస్) :** చేగుంట పట్టణ కేంద్రం లో గల పిఏసిఎస్ సొసైటీ చైర్మన్ గా అనంతసాగర్ గ్రామానికి చెందిన బోనగిరి బాగులు నేడు అధ్యక్షులుగా బాధ్యతలు స్వీకరించారు, ఈ కార్యక్రమంలో మేనేజర్ శశికాంత్ రెడ్డి, సెక్రటరీ సందీప్, డైరెక్టర్లు సిద్దిరాములు, వడ్ల మోహన్, తదితరులు పాల్గొన్నారు

# పంచాయతీ ఎన్నిక నేపథ్యంలో చీరల పంపిణీ

- ప్రభుత్వంపై మండిపడ్డ మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కృష్ణా గౌడ్



**వెల్దుర్తి, నవంబర్ 24 (సిరి న్యూస్) :** పంచాయతీ ఎన్నికల దృష్ట్యా ప్రభుత్వం మహిళలకు చీరల పంపిణీకి శ్రీకారం చుట్టిందని టిఆర్ఎస్ నాయకుడు కృష్ణ గౌడ్ ప్రభుత్వాన్ని విమర్శించారు. గ్రామీణ ప్రాంతాల్లోని చీరలు పంపిణీ చేస్తున్నారని, పట్టణ ప్రాంతాలలో ఎన్నికలు లేనందున ఈ ప్రాంతాల్లో మహిళలకు మొండి చేయి చూపుతున్నారని అన్నారు. ప్రస్తుతము ఏ పండుగలు లేవని కేవలం పంచాయతీ ఎన్నికల ఓట్ల కోసం ప్రజల ను మోసం చేస్తున్నారని ఆరోపించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో మహిళలకు ఇచ్చిన హామీలలో అనేకం అమలు చేయకుండా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నారన్నారు. మహిళల మీద గౌరవం ఉంటే గతంలో హామీ ఇచ్చిన మహాలక్ష్మి పథకం కింద నెలకు రూ.2500 చెల్లించాలని అయినా డిమాండ్ చేశారు. అనేక నెలలుగా గ్యాస్ సబ్సిడీ కూడా రావడం లేదన్నారు. తులం బంగారం విషయం ప్రభుత్వం ఎత్తడం లేదని అన్నారు. మహిళలను మోసం చేయడం సరికాదన్నారు. మీరు ఎన్ని జిమ్మిక్కులు చేసినా రాబోవు స్థానిక సంస్థల ఎన్నికలలో ప్రజలు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నమ్మరని ప్రభుత్వం పై మండిపడ్డారు.

# జిల్లా అడిషనల్ కలెక్టర్‌ను కలిసిన డీఈవో



**మెదక్ ప్రతినిది:నవంబర్ 24 (సిరిన్యూస్) :** మెదక్ జిల్లా విద్యా శాఖ అధికారిణి (డిఈఓ )విజయ సోమవారం జిల్లా అడిషనల్ కలెక్టర్ మెంచు నగేష్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. పదో తరగతి ఫలితాల్లో మెదక్ జిల్లా టాప్ స్థాయి లో ఉండేలా చర్యలు తీసుకోవాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ ఆదేశించినట్లు డిఈఓ విజయ తెలిపారు. అడిషనల్ కలెక్టర్ ను కలిసిన వారిలో జిల్లా సైన్స్ అధికారి చిలుముల రాజిరెడ్డి, సమగ్ర శిక్ష అధికారులు రాజు, నవీన్ లు ఉన్నారు.

# చెరువుకుంటలో కాలుజారి వ్యక్తి మృతి

**చేగుంట నవంబర్ 24 (సిరిన్యూస్)** :చేగుంట మండలం మక్కారాజ్ పెట్ గ్రామం లో కాలకృత్యాలకు వెళ్లిన వ్యక్తి కుంట లో కాలుజారి మరణించిన సంఘటన గ్రామం లో చోటు చేసుకుంది,విషయం తెలుసుకున్న చేగుంట ఎస్ ఐ 2బిక్య నాయక్, తన సిబ్బంది తో కలిసి సంఘటనానికి చేరుకుని వివరాలకు తెలిపారు, సిద్దిపేట పట్టణం, భరత్ నగర్ కి చెందిన మహమ్మద్ హర్షద్ (40) గత ఒక సంవత్సరము నుండి తన భార్య పిల్లలతో తన అత్తగారి గ్రామమైన మక్కరాజుపేట లో ఉంటూ పెయింటింగ్ పనిచేసుకుంటూ కుటుంబ సభ్యులతో కలిసి బతుకుతున్నాడు, మధ్య రాత్రి కాలకృత్యాలు కోసమని తన ఇంటి సమీపంలో గల చాన్మాన్ కుంట సమీపంలోకి వెళ్లగా ప్రమాదవశాత్తు కాలుజారి కుంటలో పడి చనిపోయినాడు అని మృతిని భార్య తహేర బేగం, ఫిర్యాదు మేరకుచేగుంట ఎస్ ఐ చైతన్య కుమార్ రెడ్డి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు ప్రారంభించరు, శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం తూప్రాన్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు, మృతునికి ఒక కుమారుడు,ఒక కుమారుడు, ఒక కూతురు ఉన్నట్టు గ్రామస్తులు తెలిపారు.




# తృటిలో తప్పిన ప్రమాదం

**తూప్రాన్ నవంబర్ 24 సిరి న్యూస్) :** తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లి వాగు బ్రిడ్జి పైన సోమవారం ఉదయం లారీ అదుపుతప్పి బ్రిడ్జి పక్కనున్న చెట్లను ఢీకొనడంతో పెను ప్రమాదం తప్పింది నాగపూర్ నుండి బెంగళూరు వెళుతున్న లారీ డ్రైవర్ విమల్ యాదవ్ క్లీనర్ వికాస్ యాదవ్ కొద్దిపాటి గాయాలతో బయటపడ్డారు..



# ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేయాలి




- కొల్చారం పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డీవీ శ్రీనివాసరావు
- గ్రామాల్లో సైబర్ క్రైమ్, డ్రగ్స్‌పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలి

**కొల్చారం నవంబర్24 (సిరి న్యూస్) :** మొదటగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఎస్పీ ఆవరణ పరిశుభ్రతపై సూచనలు చేశారు. అనంతరం స్టేషన్ రికార్డులను పరిశీలిస్తూ అండర్ ఇన్వెస్టిగేషన్ కేసుల పూర్తి వివరాలను అడిగి తెలుసుకున్నారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరిస్తూ, ఎలాంటి పెండెన్సీ లేకుండా చూడాలని, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తును చేపట్టి త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.. సీసీ కెమెరాల పనితీరు గురించి కూడా ఎస్‌హెచ్‌ఓ నుండి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి రోజూ సాయంత్రం వాహనాల తనిఖీలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు.సిబ్బందితో మాట్లాడుతూ విధి నిర్వాహణలో అంకితభావంతో పని చేయాలని, ఎవరికైతే ఏ విధులు కేటాయించబడతాయో వాటిని సమయానికి పూర్తి చేయాలని సూచించారు. విధి నిర్వహణలో అలసత్వం వహిస్తే శాఖ పరమైన చర్యలు ఉంటాయి అని హెచ్చరించారు. సిబ్బంది యొక్క పిల్లల చదువులను అడిగి తెలుసుకున్నారు. విధుల పరంగా ఎలాంటి సమస్య ఉన్నా తాను అందుబాటులో ఉంటానని తెలిపారు. రానున్న ఎన్నికల సమయంలో పూర్తిస్థాయి సంసిద్ధతతో ఉండాలని, మండలాలు మరియు గ్రామాలను సందర్శిస్తూ విపిఓ విధానాన్ని కచ్చితంగా అమలు చేయాలని సూచించారు. గ్రామాల్లో జరిగే ఆసాంఘిక కార్యకలాపాలు, సామాజిక విఘాతం కలిగించే అంశాలపై సమగ్ర సమాచారం రాబట్టేందుకు పటిష్టమైన సమాచార వ్యవస్థను నిర్మించుకోవాలని సిబ్బందికి సూచించారు. గ్రామాల్లో ప్రజలకు గంజాయి, ఇతర మాదకద్రవ్యాలు, సైబర్ క్రైమ్, చైల్డ్ మ్యారేజ్, వుమెన్ హరాస్మెంట్ వంటి సమస్యలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రజలను చైతన్యపరచాలని ఎస్పీ పలు సూచనలు చేశారు.. ఈ కార్యక్రమం లో రూరల్ సీఐ జర్జ్ మరియు కూల్చారం ఎస్సై అహ్మద్ మోహినొద్దీన్ సిబ్బంది పాల్గొన్నారు.




# బీజేపీతోనే దేశాభివృద్ధి సాధ్యం

- నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి



**పెద్ద శంకరంపేట్.. నవంబర్ 24 సిరి న్యూస్) :** భారతీయ జనతా పార్టీతోనే దేశాభివృద్ధి సాధ్యం అవుతుందని నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి అన్నారు.. సోమవారం పెద్ద శంకరంపేటలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో పలువురు బిజెపి పార్టీలో చేరారు.. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే విజయ్ పాల్ రెడ్డి మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో భారతదేశం అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుకు దూసుకుపోతుందన్నారు.. ఇటీవల బీహార్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో సైతం ఎన్డీఏ కూటమికి ప్రజలు భారీ మెజారిటీతో గెలిపించారని పేర్కొన్నారు.. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అత్యధిక స్థానాల్లో బిజెపి పార్టీ అభ్యర్థులు గెలుపొందేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలి అన్నారు.. ఈ కార్యక్రమంలో మెదక్ జిల్లా బిజెపి నాయకులు కోణం విట్టల్.. పేట మండల బిజెపి అధ్యక్షుడు శ్రావణ్ కుమార్.. మండల ప్రధాన కార్యదర్శి ఎం కృష్ణ.. బీజేవైఎం అధ్యక్షుడు బుగుడాల కృష్ణ.. నాయకులు చందుపట్ల అనిల్.. రహీం ధ్రువ కుమార్ తదితరులు పాల్గొన్నారు..

# మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్



**మెదక్ నవంబరు 24 (సిరిన్యూస్) :** మహిళా సాధికారత దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెల్దుర్తి వెంకటేష్‌గౌడ్ అన్నారు. మండల కేంద్రంలో సోమవారం రోజున మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను అందించి మాట్లాడారు ప్రభుత్వం మహిళల ఆత్మగౌరాన్ని పెంచే లక్ష్యంతో ఇందిరమ్మ చీరలు అందిస్తున్నామన్నారు. అలాగే స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా మహిళలు ముందు వెళ్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పంజా మహేందర్, సత్యనారాయణ, శ్రీకాంత్, గరుగుల శ్రీనివాస్, సుధాకర్, మహేష్ మహిళా సంఘాల సభ్యులతో తదితరులు ఉన్నారు.

# వాళ్లకేనా చీరలు... మాకివ్వరా

- బచ్చురాజుపల్లిలో మహిళలు నిరసన



**మెదక్, నవంబరు 24 (సిరి న్యూస్) :** కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను మహిళా గ్రూపుల సభ్యులకు మాత్రమే పంపిణీ చేయడాన్ని మెదక్ జిల్లా నిజాంపేట మండలం బచ్చురాజ్పల్లిలోని గ్రామ మహిళలు వ్యతిరేకిస్తున్నారు. ఈ విషయంపై సోమవారం రోజున పంపిణీ కేంద్రం వద్ద గొడవకు దిగారు. గ్రూపుల మహిళలు ఓటేస్తేనే కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిందా..గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో అందరికి చీరలు ఇచ్చారని, ఇప్పుడూ మాత్రం కొందరికే పంపిణీ చేయడం ఏంటని ప్రశ్నించారు. ఇప్పటికైనా మహిళలు అందరికీ ఇందిరమ్మ చీరల పంపిణీ చేపట్టాలని డిమా డిమాండ్ చేశారు.

# వ్యసనాలకు దూరంగా విద్యను అభ్యసించాలి

- సామాజిక రుగ్మతలపై విద్యార్థులకు అవగాహన
- నిజాంపేట ఎస్సై రాజేష్



**మెదక్ నవంబర్ 24 (సిరి న్యూస్) :** యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండి సత్ప్రవర్తనతో విద్యను అభ్యసించి ఉన్నత స్థాయిలో ఎదగాలని ఎస్సై రాజేష్ పేర్కొన్నారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రోజున మేలుకొలుపు పోలీస్ కళాబృందంచే డ్రగ్స్ నిర్మూలన,ఆన్లైన్ మోసాలు, బాల్య వివాహాలు,సెల్ ఫోన్ డ్రైవింగ్, చేతబడి, మూఢనమ్మకాలపై విద్యార్థులకు అవగాహన కల్పించి మాట్లాడారు విద్యార్థులు, యువకులు చిన్నతనం నుండే చదువుపై దృష్టి పెట్టి ఉన్నత లక్ష్యాల వైపుగా అడుగులు వేయాలని, వాహనాలు నడిపేటప్పుడు రోడ్డు నియమాలను పాటించాలని, డ్రగ్స్, ఆన్ లైన్, సైబర్ నేరాలతో జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ యాదగిరి కళాబృందం సభ్యులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు ఉన్నారు.

Published by **Badhe Jayasree** on behalf of **Siri Media**. Published at Flat No. 104, Kapil Kausalya Apartment, Shilpa Cereny County Vencher, Near MBR Garden, Pothireddypally X Road, Sangareddy, Telangana State - 502201. Phone : **9697889922**. E-Mail : **siridailynews@gmail.com**.



# గీతంలో ఉత్సాహంగా ఎన్‌సీసీ దినోత్సవం

- కవాతుతో ఆకట్టుకున్న క్యాడెట్లు
- అదనంగా మరో 80 మంది క్యాడెట్ల మంజూరు









**పటాన్ చెరు నవంబర్ 24 (సిరి న్యూస్):** హైదరాబాదు లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో సోమవారం 77వ ఎన్ సీసీ వ్యవస్థాపక దినోత్సవాన్ని దాదాపు 100 మంది క్యాడెట్లతో ఉత్సాహంగా నిర్వహించారు. 1948లో స్థాపించిన నేషనల్ క్యాడెట్ కార్ప్స్ (ఎన్ సీసీ), భారతదేశ యువతలో క్రమశిక్షణ, నాయకత్వం, సేవ, దేశ నిర్మాణాన్ని పెంపొందిస్తున్న విషయం విదితమే. ఈ వేడుకలు క్యాడెట్ల సమావేశం, కవాతుతో ప్రారంభమయ్యాయి. తరువాత గీతం హైదరాబాదు అదనపు ఉప కులపతి ప్రొఫెసర్ డీ.ఎస్.రావు జెండా ఎగురవేయగా, క్యాడెట్లు ఎన్ సీసీ ప్రతిజ్ఞ చేసి, విధి, జాతీయ విలువల పట్ల వారి నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.నిజామాబాదు లోని ఎన్ సీసీ గ్రూపు ప్రధాన కార్యాలయ గ్రూప్ కమాండర్ కల్నల్ రాజేష్ కపూర్ ఎఫ్ఎఫ్ఎఫ్ఎస్ పథకం కింద అదనంగా మరో 80 మంది క్యాడెట్లను మంజూరు చేశారని ప్రొఫెసర్ డీ.ఎస్.రావు వెల్లడించారు. దీని వలన గీతం క్యాడెట్ల సంఖ్య 160కి పెరిగి, దాదాపుగా రెట్టింపు అయిందని, ఇకమీదట పూర్తి కంపెనీగా పనిచేయడానికి వీలు కల్పిస్తుందన్నారు. సంగారెడ్డిలోని 33 (టి) బెటాలియన్ కింద పనిచేస్తున్న గీతం ఎన్ సీసీ గత ఐదేళ్లుగా శారీరక శిక్షణ శిబిరాలు, సాంస్కృతిక కార్యక్రమాలలో స్థిరంగా రాణించిందని రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ తెలిపారు. యువశక్తి - వికసిత్ భారత్ దార్శనికత కు అనుగుణంగా బాధ్యతాయుతమైన, దేశ భక్తి, క్రమశిక్షణతో కూడిన యువతను రూపొందించడం లో ఎన్ సీసీ కీలక పాత్ర పోషిస్తోందని ఆతిథ్య విభాగంక్యాంపస్ లైఫ్ డైరెక్టర్ అంబికా ఫిలిప్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎన్ సీసీ అండర్ ఆఫీసర్ల సహకారంతో, కేర్ టేకింగ్ ఆఫీసర్ అజయ్ కుమార్ సమన్వయం చేశారు. వివిధ కార్యక్రమాలలో రాణించిన అత్యుత్తమ క్యాడెట్లకు జ్ఞాపికలను అందజేశారు. గీతం ఎన్ సీసీలో భాగంగా, క్యాడెట్ల ఐక్యత, గర్వాన్ని ప్రతిబింబించే గ్రూపు ఫోటో సెషన్ తో కార్యక్రమం ముగిసింది.









# ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవం

**సదాశివపేట. నవంబర్ 24 (సిరి న్యూస్) :** సదాశివపేట పట్టణంలోని శ్రీ హనుమాన్ నగర్ వీరాంజనేయ స్వామి దేవాలయ ప్రారంభోత్సవము మరియు స్వామివారి విగ్రహ పున ప్రతిష్ట ధ్వజ స్తంభ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి కాశీ జ్ఞాన సింహాసనాదీశ్వర శ్రీశ్రీశ్రీ జగద్గురు 1008 డా. చంద్రశేఖర శివాచార్య మహా స్వాములు రావడం జరిగిందని ఆలయ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అన్నారు. కాశీ జగద్గురువులు ఒకరోజు ముందుగానే సదాశివపేటకు రావడంతో అంగరంగ వైభవంగా వికారాబాద్ రోడ్లో గల హనుమాన్ మందిర్ నుండి దీప కాంతులతో మహిళా మణుల కోలాటాల నడుమ అంగరంగ వైభవంగా కాశీ జగద్గురువులను మరియు ధ్వజ స్తంభ ఊరేగింపు అంగరంగ వైభవంగా కొత్త గొల్ల సోమశేఖర్ ఆధ్వర్యంలో నిర్వహించినట్లు తెలియజేశారు. ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు సోమవారము ఉదయము కాశి జగద్గురువులు నూతనంగా నిర్మించి నటువంటి దేవాలయాన్ని సందర్శించి ఆంజనేయస్వామి విగ్రహానికి మరియు ధ్వజ స్తంభానికి జల సంప్రోక్షణ గావించడం జరిగిందని నిర్వాహకులు తెలియజేశారు. తదుపరి ఆలయ అధ్యక్షులు మరియు ఆలయ కమిటీ సభ్యులు కాశి జగద్గురువులకి పాదపూజ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా కాశి జగద్గురువులు మంగళ ఆశీస్సులు అందజేస్తూ ఒక కుటుంబం సంతోషంగా ఉండాలి అంటే గృహం తప్పనిసరి అదేవిధంగా గ్రామము పట్టణము ఈ ప్రపంచమంతా సుభిక్షంగా ఉండాలంటే ప్రతి ఊరిలో దేవాలయం తప్పనిసరి అని అన్నారు. ఆంజనేయస్వామి దేవాలయం అద్భుతంగా నిర్మించడం జరిగింది ఆంజనేయస్వామి భక్తులందరి లోపట గొప్ప దృఢమైనటువంటి శక్తిని ప్రసాదించాలని జగద్గురువులు మంగళ ఆశీస్సులు తెలియజేశారు. ఈకార్యక్రమంలో తంగడపల్లి ఆశ్రమ పీఠాధితులు షటస్థల బ్రహ్మ 108 శ్రీ శివయోగి శివచార్య మహాస్వామి, బర్దిపూర్ ఆశ్రమ పీఠాధితులు శ్రీ సిద్ధేశ్వరా నందగిరి మహారాజ్, ఆలయ ప్రధాన అర్చకులు శివకోటి స్వామి, అర్చక పురోహితులు తదితరులు పాల్గొన్నారు.



## నాయకులను కలిసిన
# డీసీసీ అధ్యక్షురాలు ఆంక్ష రెడ్డి



**తూప్రాన్ నవంబర్ 24 సిరి న్యూస్) :** మున్సిపల్ పరిధిలోని కాంగ్రెస్ నాయకులు సోమవారం రోజు నూతనంగా ఎన్నికైన సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ డి సి సి అధ్యక్షురాలు తూముకుంట ఆంక్ష రెడ్డిని కలిసి సన్మానించిన తూప్రాన్ నాయకులు అక్కడినుండి హైదరాబాదులోని తెలంగాణ పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి బుకే అందజేశారు అక్కడినుండి తెలంగాణ ప్రభుత్వ సలహాదారు వేయం నరేందర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు కార్యక్రమంలో గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే తూముకుంట నర్సారెడ్డి తూప్రాన్ నాయకులు ఐ వి ఎఫ్ రాష్ట్ర కోశాధికారి నారాయణ గుప్తా విశ్వరాజ్ కృష్ణ ఇతర నాయకులు పాల్గొన్నారు






## ప్రారంభోత్సవానికి సిద్ధమైన
# సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి

**పటాన్ చెరు, నవంబర్ 24 (సిరి న్యూస్):** పటాన్ చెరు డివిజన్ పరిధిలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో నూతనంగా నిర్మిస్తున్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులు పూర్తయ్యాయని.. అతి త్వరలో ఆస్పత్రికి సంబంధించిన పూర్తి స్థాయి సామాగ్రి రాబోతుందని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం ఆస్పత్రి వైద్యులు, టీ జీ ఎం ఎస్ ఐ డీ సీ విభాగం అధికారులతో కలిసి ఆసుపత్రిని పరిశీలించారు. అనంతరం క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ, 187 కోట్ల రూపాయలతో ఆస్పత్రి నిర్మాణ పనులు శరవేగంగా చేయడం జరిగిందని తెలిపారు. ఆస్పత్రి సివిల్ వర్క్ పూర్తి కావడం జరిగిందని,విఆపరేషన్ థియేటర్, స్కానింగ్ మెషిన్లు, ఇతర పరికరాల కోసం 23 కోట్ల 56 లక్షల రూపాయల నిధులు వెచ్చించడం జరుగుతుందని తెలిపారు. రాబోయే నెల రోజుల్లో ఆసుపత్రి ప్రారంభోత్సవానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. నూతన ఆసుపత్రి అందుబాటు లోకి రావడం ద్వారా పటాన్ చెరు నియోజకవర్గ ప్రజలకు పైసా ఖర్చు లేకుండా అత్యాధునిక వైద్యం అందుబాటు లోకి వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. హరిత ట్రిబ్యునల్ ఆదేశాల మేరకు. గత ప్రభుత్వ హయాంలో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా ఆసుపత్రి నిర్మాణానికి శంకుస్థాపన చేయడం జరిగిందని గుర్తు చేశారు. ప్రస్తుత ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ఆసుపత్రిని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ స్టేట్ మెడికల్ సర్వీసెస్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ (టీ ఎస్ ఎం ఎస్ ఐ డీ సీ) ఆధ్వర్యంలో నిర్మాణ పనులు పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. పారిశ్రామిక ప్రాంతంలో వెలువడే కాలుష్యం మూలంగా వచ్చే వ్యాధులను గుర్తించి అందుకు అవసరమైన వైద్య విభాగాలను, నిపుణులైన వైద్యులు ఆస్పత్రిలో అందుబాటులో ఉంటారని తెలిపారు. దీంతో పాటు



ప్రధానంగా పారిశ్రామిక వాడల్లో జరిగే ప్రమాదాలను దృష్టిలో ఉంచుకుని అందుకు అవసరమైన అత్యాధునిక శస్త్ర చికిత్స విభాగాలు సైతం ఇందులో ఏర్పాటు కానున్నాయని పేర్కొన్నారు. ఈ సమావేశంలో డిసిహెచ్ఎస్ షరీఫ్, ఈఈ రవీందర్ రెడ్డి, ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ చంద్రశేఖర్, ఆసుపత్రి సలహా సంఘం కమిటీ సభ్యులు కంకర సీనయ్య, తదితరులు పాల్గొన్నారు.



# బ్రాహ్మణులను కించపరిస్తే సహించం



▪ తెలంగాణ సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం

**సంగారెడ్డి నవంబర్ 24 (సిరి న్యూస్) :** ఒక నాస్తికుడు నాస్తిక సంఘం అడ్డుపెట్టుకొని హిందూ సంప్రదాయాలను ముఖ్యంగా బ్రాహ్మణులను విమర్శిస్తూ ఒక సందర్భం లేని సభలో తీవ్రంగా బ్రాహ్మణులను దర్శించిన నాస్తికుడు జీడి సారయ్య ను వెంటనే అరెస్టు చేయాలని.. సనాతన ధర్మాన్ని కాపాడాలని సంగారెడ్డి మండల బ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నేడు కలెక్టర్ గారికి మరియు ఎస్పీ గారికి వినతి పత్రం సమర్పించారు.. మన భారతదేశం సనాతన ధర్మానికి మరియు ఆధ్యాత్మికతకు ఎంతో పేరుగాంచింది. ఇతర దేశ ప్రజలు కూడా మన సనాతన ధర్మాన్ని పాటిస్తున్నారని.. అలాంటి హిందూ ధర్మాన్ని హిందూ దేవతలను కించపరిచే విధంగా పాటలు పాడుతూ బ్రాహ్మణులను కించపరుస్తూ నీవు అంగి ఎందుకు తొడగ వయ్య బాపనయ్యా-నీవు జంధ్యం ఎందుకు తీయవయ్య బాపనయ్య"అంటూ పాట పాడిన సారయ్యను వెంటనే అరెస్టు చేయాలని.. ఇతని పాటను అప్లోడ్ చేసిన యూట్యూబ్ ఛానల్ పై క్రిమినల్ చర్యలు చేపట్టాలని వారు వినతి పత్రంలో పేర్కొన్నారు. భారతదేశమం టేనే ఆధ్యాత్మికతకు.. సనాతన ధర్మానికి పెట్టింది పేరు అని హిందువులు ఆరాధించే దేవుళ్లను.. గుడిలో సేవలందిస్తున్న బ్రాహ్మణులను కించపరిచి అసభ్యకర పాటలతో హిందూ ధర్మాన్ని అవమానమాన పరుస్తున్న ఈ ప్రత్యేక ముఠాను వెంటనే అరెస్టు చేసి తగిన చర్యలు తీసుకోవాలని వినతి పత్రంలో సంగారెడ్డి జిల్లా కలెక్టర్కు మరియు సూపరెంట్ ఆఫ్ పోలీస్ సంగారెడ్డి గారికి వినతిపత్రం అందజేశారు.. ఎట్టి నాస్తికులకు ప్రజావేదికగా ఉన్న యూట్యూబ్ ఛానల్ పల్లవోని రమణ పేరు మీద ఉన్న యూట్యూబ్ ఛానల్ హిందువుల సంప్రదాయాలు దెబ్బ తీసే విధంగా తమ చానల్లో ప్రచారం చేస్తూ. ముందుకు వెళుతున్న పై ఛానల్పై దాని యాజమాన్యంపై క్రిమినల్ కేసులు పెట్టాలని..



# కరెంటు తీగలకు తగిలి హార్వెస్టర్ అగ్నికి ఆహుతి



- ప్రమాదం నుండి బయటపడిన డ్రైవర్
- దాదాపు పది లక్షల వరకు నష్టం
- కోతకు సిద్ధంగా ఉన్న వరి పొలం
- మంటలు ఆర్పిన అగ్నిమాపక సిబ్బంది

**గుమ్మడిదల రూరల్, నవంబర్ 24 (సిరి న్యూస్) :** వరి కోస్తున్నంగా ప్రమాదవశాత్తు కరెంటు తీగలు తగిలి విద్యుత్ ఘాతానికి గురైన సంఘటన సోమవారం బొంతపల్లి లో చోటుచేసుకుంది. గుమ్మడిదల పురపాలక సంఘం పరిధిలోని బొంతపల్లి గ్రామంలో వరి పొలం కోత చేస్తుండగా పొలం పైనుండి పోయిన కరెంట్ తీగలు ప్రమాదవశాత్తు కోత మిషన్ కు తగలడంతో వెంటనే షార్ట్ సర్క్యూట్ కావడంతో మంటలు చెలరేగినట్లు డ్రైవర్ నవీన్ తెలిపారు. ఈ విషయం తెలియ డంతో ట్రాక్టర్ పై నుండి కిందికి దూకి ప్రాణాలు కాపాడుకున్నట్లు ఆయన తెలిపారు. కామారెడ్డి జిల్లా నారాయణపేట గ్రామానికి చెందిన సాయిలు వరి కోత మిషన్ బొంతపల్లి గ్రామంలోని ఆలేటి రుక్మా రెడ్డికి చెందిన వరి పొలంలో వరి కోత కోస్తున్నారు. ఈ పంట పొలం పైనుండి కరెంటు తీగలు వేలాడుతూ ఉన్న విషయాన్ని గమనించలేకపోయిన డ్రైవర్ ఎత్తుగా ఉన్న వారి కోత మిషన్ కి తగలడంతో వెంటనే మంటలు చెదరేగినట్లు ఆయన తెలిపారు. ఈ విషయం తెలిసిన వెంటనే నర్సాపూర్ లోని అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో హుటాహుటిన సంఘటన స్థలానికి చేరుకొని అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పి వేశారు దాదాపుగా పది లక్షల నష్టం వాటిల్లినట్లు హార్వెస్టర్ యజమాని సాయిలు తెలిపారు.



# పోచారంలో దొంగల హల్ చల్

▪ 45 తులాల బంగారం చోరీ

**పటాన్ చెరు నవంబర్ 24 (సిరి న్యూస్) :** బిడ్డ పుట్టిన సంతోషం లేకుండా చేసిన దొంగలుపటాన్ చెరు పోలీస్ స్టేషన్ పరిధిలో తాళం వేసిన ఇంట్లో చోరీ జరిగింది. ఈ సంఘటన లో సుమారు 45 తులాల బంగారం, వెండిని దొంగలు ఎత్తుకెళ్లారు. పోలీసులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి. సికింద్రా బాద్ కు చెందిన ఉత్తమ్ పటాన్ చెరు మండలం పోచారం పరిధి లోని సాయి దర్శన్ కాలనీలో నివాసం ఉంటున్నాడు. భార్య ప్రసవం కోసం కుటుంబ సభ్యులంతా ఈనెల 16న ఇంటికి తాళం వేసి వెళ్లారు. ఇదే అదునుగా చూసిన దొంగలు ఇంట్లో చోరీకి పాల్పడ్డారు. బాధితుడి ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన పోలీసులు క్లూస్ టీమ్ తో విచారణ చేపట్టారు.

# భోపాల్లో ఇస్నాపూర్ విద్యార్థుల ప్రతిభ



**పటాన్ చెరు, నవంబర్ 24 (సిరి న్యూస్) :** మధ్య ప్రదేశ్ లో ని భోపాల్ లో ఈనెల 18 నుంచి 23 వరకు నిర్వహించిన జాతీయ స్థాయి సైన్స్ ఫెయిర్ లో పటాన్ చెరు మండలం ఇస్నాపూర్ విద్యార్థులు సత్తా చాటారు. విద్యార్థులు ప్రదర్శించిన 'స్మార్ట్ లైఫ్ సేవర్ స్టిక్ ఫర్ ఫార్మర్' నమూనా ప్రత్యేక బహుమతిని అందుకుంది. ఈ నమూనాకు పేటెంట్ హక్కు కోసం దరఖాస్తు చేసుకున్నట్లు గైడ్ ఉపాధ్యాయుడు భాస్కర్ తెలిపారు. జాతీయ స్థాయిలో బహుమతి రావడం పట్ల పలువురు ఉపాధ్యాయులు, ఎం ఈ ఓ నాగేశ్వర్ నాయక్ తదితరులు వారిని అభినందించారు.

# 104 సంవత్సరాల వృద్ధ మహిళ మృతి



**గుమ్మడిదల రూరల్ , నవంబర్ 24 (సిరి న్యూస్) :** తెలంగాణలో అత్యంత వృద్ధురాలైన 104 ఏండ్ల భాజా సాయమ్మ మరణించారు.. గుమ్మడిదల మండలం మంబాపూర్ గ్రామానికి చెందిన భాజా సాయమ్మ నూట నాలుగు సంవత్సరాలు పూర్తి చేసుకున్నది ఆమెకు నలుగురు కుమారులు ముగ్గురు అడ పిల్లలు మనవలు మనవరాలు ఉన్నారు ఆమెకు కొడుకులు కూతుర్లు కోడళ్ళు మనమరాలు మనమల్లు అందరూ కలిసి గత నాలుగు సంవత్సరాల కిందట 100సంవత్సరాలు జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు..అయితే ఆమె అనారోగ్యం క్షీణించి నవంబర్ 24న ఆమె మరణించినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు..

# సేవ సమితీ తరుపున ఆర్థిక సాయం



**హత్నూర, నవంబర్ 24 (సిరి న్యూస్) :** హత్నూర మండలం రెడ్డిఖానాపూర్ గ్రామంలో "గడ్డమీది కొమురయ్య" అనారోగ్యముతో స్వర్గస్తులు అయ్యారు వారి కుటుబానికి "రెడ్డిఖానాపూర్ సేవ సమితీ" తరుపున 5000 ఆర్థిక సహాయం సోమవారం అందించడం జరిగింది. మృతి చిందిన వారి కుటుంబాలకు 38 మందికి 5000 వేల చొప్పున సహాయం, పాఠశాలలో లో పిల్లలకు బుక్కులు గ్రామంలో దేవాలయకు, మంచిగా చదువుకునే పిల్లలకి ఆర్థిక సాయం అమ్మాయి పెళ్లి కి వుస్తె మెట్టెలు అందజేశారు.





## బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం

# అభివృద్ధికి సంపూర్ణ సహకారం

- 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం
- రాజగోపురం పుట్టింగ్ పనుల ప్రారంభోత్సవం
- పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి







**గుమ్మడిదల రూరల్, నవంబర్ 24 (సిరి న్యూస్)** : రాష్ట్రంలో ప్రముఖ శైవ క్షేత్రంగా విరాజిల్లుతున్న బొంతపల్లి శ్రీ భద్రకాళి సమేత వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి సంపూర్ణ సహకారంతో 12 కోట్ల రూపాయలతో 150 అడుగుల రాజగోపురం నిర్మాణం చేపడుతున్నట్లు పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు సోమవారం ఆలయ ఆవరణలో నిర్మిస్తున్న రాజగోపురం పుట్టింగ్ పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నిత్యం వేలాది మంది దర్శించుకునే బొంతపల్లి వీరభద్ర స్వామి దేవాలయం అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నామని తెలిపారు. భక్తుల రద్దీకి అనుగుణంగా ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. భక్తులు, దాతల సహాయ సహకారాలతో రాష్ట్రంలోనే అతిపెద్ద రాజగోపురాన్ని నిర్మిస్తున్నామని రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేపట్టబోతున్నట్లు తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ మాజీ వైస్ చైర్మన్ ప్రభాకర్ మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్ పాలక మండలి చైర్మన్ మద్ది ప్రతాప్ రెడ్డి ఈవో శశిధర్ గుప్తా షేక్ హుస్సేన్ మాజీ ఎంపీటీసీ నాగేందర్ గౌడ్ లక్ష్మీ నారాయణ వినోద్ తదితరులు పాల్గొన్నారు..




## మందుబాబులకు అడ్డా

# జోగిపేట ఎన్టీఆర్ స్టేడియం






**ఆందోల్ నవంబర్ 24 (సిరి న్యూస్)** : ప్రజలు యువత స్టేడియం ను సరైన రీతిలో కంటే చెడు వ్యసనాలకు ఎక్కువ ఉపయోగిస్తున్నారు రాత్రయితే చాలు సిగరెట్స్ మందుబాబులకు అడ్డగా నిలిచిన స్టేడియం సరైన ప్రహరిగోడ లేనందున ప్రవేశంలో గేటు అమర్చకపోవడం దానికి తోడుగా స్టేడియంకు వాచ్మెన్ లేకపోవడంతో ఈ దుస్థితి ఏర్పడుతుంది సీనియర్ సిటిజన్స్ ను మరియు వాకర్స్ ఉదయం సాయంత్రం వాకింగ్ సక్రమంగా ఉండడానికి ట్రాక్ చుట్టూ వీధి దీపాలు లేకపోవడం విషపురుగులు తిరగడం పిచ్చి మొక్కలు పెరిగివున్న స్టేడియం లోపల నిరుపయోగంగా ఉన్న గదులు మరియు ఇండోర్స్, టాయిలెట్స్ పై సమీపంలో ప్రజలు క్రీడాకారులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. స్టేడియం ప్రవేశంలో ఒక దృఢమైన గేటు అమర్చి దానికి ఒక వాచ్మెన్ అలాగే గ్రౌండ్ మెయింటెన్ చేయడానికి, గ్రౌండ్ రన్నింగ్ ట్రాక్ చుట్టూ విధి దీపాలు అమర్చాలి అలాగే సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాలి ప్రజలు వ్యక్తపరుస్తుంది. భద్రత ఏర్పాటు ఆందోల్ నియోజకవర్గం స్థాయిలో అతిపెద్ద క్రీడా స్థలం మన పట్టణంలో ఉండడం వల్ల పరిసర ప్రాంతాల యువకులకు ఈ ఎన్టీఆర్ స్టేడియం ఉపయోగపడుతుంది. అందరూ శారీరక సామర్థ్య పరీక్షలకు సంబంధం కావడానికిగాను ఆసక్తిగల సీనియర్ జూనియర్ విద్యార్థులు సద్వినియోగం చేసుకుంటున్నారు. ఓవరాల్ స్టేడియం లోపల ఒక ఇండోర్, బాస్కెట్బాల్, బ్యాట్మెంటన్ కోర్టు, కబడ్డీ ఇండోర్ మ్యాట్, వాలీబాల్, స్విమ్మింగ్ పూల్ లాంటి సదుపాయాలు కలిగించడం పట్ల గ్రామీణ ప్రాంతాల నుంచి రాష్ట్ర జాతీయ స్థాయి పోటీలలో పాల్గొని అవకాశాలలో ఎక్కువగా ఉంటాయి.

## టాలెంట్ టెస్ట్ విజేతలకు సన్మానం



**సదాశివపేట. నవంబర్ 24. (సిరి న్యూస్)** :సదాశివపేట మండల స్థాయి చెకుముకి టాలెంట్ టెస్ట్ 2025 లో ప్రథమ స్థానం సాధించిన జీనియస్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ విద్యార్థులు రోహన్ రెడ్డి, తహేర యూసుఫ్, ఖాజా మొయినుద్దీన్ లను ఎమ్మెల్యే చింతా ప్రభాకర్. సోమవారం క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సన్మానించారు. సదాశివపేట పట్టణ మరియు మండలంలోని అన్ని ప్రభుత్వ మరియు ప్రైవేటు పాఠశాలలు పాల్గొన్న ఈ టాలెంట్ టెస్ట్ లో జీనియస్ విద్యార్థులు ప్రథమ స్థానం సాధించినందుకు అభినందనలు తెలిపారు. ఎస్ జి ఎఫ్ రాష్ట్ర స్థాయి ఫూట్ బాల్ విజేత అయిన ఉమ్మడి మెదక్ జిల్లా టీం సభ్యురాలు, జీనియస్ విద్యార్థిని అక్షర ను కూడా కూడా ఎమ్మెల్యే సన్మానించారు. జీనియస్ స్కూల్ విద్యార్థులు ,అన్ని రంగాలలో ప్రథమ స్థానం సాధిస్తున్నందుకు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ముద్ద నాగనాథ్, వైస్ చైర్మన్ కూచి శ్రీనివాస్, కరెస్పాండెంట్ రఘు వర్ధన్ రెడ్డి, డైరెక్టర్ అమరేందర్ రెడ్డి ప్రిన్సిపల్ ప్రీతి, ఉపాధ్యాయులు జ్ఞానేశ్వర్, ఉమారాణి, రాణా ప్రతాప్ సాయి కిరణ్ పాల్గొన్నారు.

# ప్రైవేటు పాఠశాల బస్సులో చెలరేగిన మంటలు

**జహీరాబాద్ నవంబర్ 24 (సిరి న్యూస్)** : జహీరాబాద్ లో ప్రైవేటు పాఠశాల బస్సులో మంటలు చెలరేగాయి. డ్రైవర్ అప్రమత్తతో విద్యార్థులకు పెను ప్రమాదం తప్పింది. పట్టణంలోని రావూస్ పాఠశాల బస్సు 32 మంది విద్యార్థులను ఇళ్లలో దింపేందుకు వెళ్తుండగా బీదర్ చౌరస్తాలో బ్యాటరీ, ఇంజన్ కింది భాగంలో పొగలతో కూడిన మంటలు వచ్చాయి. పొగలను గమనించిన డ్రైవర్ బస్సును రహదారి పక్కకు నిలిపివేసి చిన్నారులను కిందకు దింపేశాడు. పక్కనున్న వాహనంలోని మంటలు అదుపు చేసే సిలిండర్ తో బ్యాటరీ ఇంజన్ భాగాల్లో స్ప్రే చేసి మంటలను అదుపు చేశాడు. అనంతరం స్థానికులు హోటళ్లలోంచి బకెట్లు, బిందెలతో నీళ్లు తీసుకొచ్చి మంటలను అదుపు చేశారు. ఎవరికీ ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరిపీల్చుకున్నారు.

